విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 16 నవంబర్ 2024 పేజీలు :4 వేల : 2.00




## ఇండ్ల స్థలాల కేటాయింపులో జాప్యం వద్దు




**మన వార్త** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించే విషయంలో ఆలస్యం చేయొద్దని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు సీఎం రేవంత్?రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వం నమ్మబలికి జర్నలిస్టులకు అన్యాయం చేసిందన్నారు. గురువారం హైదరాబాద్ లో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య, ప్రభుత్వ విధానం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యపై సీఎం మాట్లాడిన తీరు యావత్ జర్నలిస్టులను నిరాశకు గురి చేసిందన్నారు. తాము రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం అనడం సరికాదన్నారు.

## ప్రతి గింజా కొంటాం రైతులెవరూ ఆందోళన చెందొద్దు




**మన వార్త** రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజా కొంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు భరోసా ఇచ్చారు. వరి సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కేబినెట్?సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తామని తెలిపారు. రైతులను అడ్డంపెట్టుకుని అపోజిషన్ పార్టీలు కుట్రలు చేయొద్దని సూచించారు. సెక్రటేరియెట్?లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. "కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాల సాగు 25 లక్షల నుంచి 40 లక్షల ఎకరాలకు పెరిగింది. సన్నాలకు బోనస్ ఇస్తామని ప్రకటించడమే దీనికి కారణం. రాష్ట్ర వ్యాప్తంగా 7,411 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినం. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. మళ్లీ పవర్?లోకి వచ్చేందుకు రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నది.రైతుల సంక్షేమం కోసం మా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది. బోనస్ కారణంగా వానాకాలం సీజన్?లో దొడ్డు రకం వరి సాగు 41 లక్షల ఎకరాల నుంచి 21లక్షల ఎకరాలకు పడిపోయింది'అని మంత్రి తుమ్మల తెలిపారు. ఇతర దేశాలకు సన్నాలను ఎగుమతి చేసే అవకాశం ఉందన్నారు. రైతులను బీఆర్ఎస్ రెచ్చగొట్టి ఆందోళనలు చేయిస్తున్నదని మండిపడ్డారు.రేషన్ కార్డుదారులకు 17 లక్షల టన్నుల సన్న బియ్యంసంక్రాంతి నుంచి రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని తెలిపారు. "సంక్రాంతి నుంచి రేషన్ కార్డుదారులతో పాటు అంగన్?వాడీ సెంటర్లు, అన్ని ప్రభుత్వ హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశంతోనే.. బోనస్ ప్రకటించినం. రాష్ట్ర వ్యాప్తంగా 90లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. సుమారు 17 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతాయి. గవర్నమెంట్ స్కూళ్లు, అంగన్?వాడీ సెంటర్లలో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, హాస్టళ్లలో మొత్తం కలిపి ఏటా 24లక్షల టన్నులకు పైగా సన్న బియ్యం కావాలి. ప్రభుత్వమే సన్న రకం వడ్లు సేకరించి మిల్లింగ్ చేయిస్తది.పరిశ్రమల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుంటే.. అధికారులపై బీఆర్ఎస్ లీడర్లు హత్యాయత్నం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. సింపతీ పొందేందుకు కేటీఆర్ అరెస్ట్ కోసం పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. లగచర్ల ఘటనపై ఉన్నత స్థాయి అధికారితో విచారణ సాగిస్తున్నామని తెలిపారు. "అమాయక గిరిజన రైతులను అడ్డం పెట్టుకుని కేటీఆర్ దుర్మార్గపు రాజకీయాలకు పాల్పడుతున్నడు. బీఆర్ఎస్ పాలనలో గిరిజనుల భూములు బలవంతంగా లాక్కున్నరు. ప్రజాభిప్రాయానికి సీఎం రేవంత్ విలువ ఇచ్చి.. కలెక్టర్?ను పంపిస్తే.. బీఆర్ఎస్ ముసుగు వేసుకున్న కొందరు దాడికి యత్నించారు.

## మార్చి కల్లా కాజీపేట ఆర్వోబీ పనుల పూర్తి


# ఎంపీ కడియం కావ్య




**మన వార్త** కాజీపేట లోని ఫాతిమానగర్ ఆర్వోబీ పనులను మార్చికల్లా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, ఆర్ అండ్ బీ అధికారులు, రైల్వే అధికారులతో కలిసి కాజీపేటలోని ఫాతిమానగర్ దగ్గర ఆర్వోబీ పనులను పరిశీలించారు.బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివా స్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.బ్రిడ్జి నిర్మాణం కోసం మెటీరియల్ తెప్పించడం జరిగిందని, పది రోజుల్లో పూర్తి మెటీరియల్ తెప్పిస్తామని తెలిపారు.

## ఇద్దరూ 30 ఏళ్ల లోపు కుర్రాళ్లు

### గచ్చిబౌలి విప్రో సర్కిల్ దగ్గర విషాద ఘటన





**మన వార్త** నగరంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఇద్దరు యువకులు బైక్?పై అతి వేగంగా వెళుతూ అదుపు తప్పి డివైడర్?ను ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు స్పాట్?లోనే మృతి చెందారు. ట్రిపుల్ ఐటి చౌరస్తా నుంచి విప్రో సర్కిల్ మార్గంలో అతివేగం వల్లే బైక్ అదుపు చేయలేక డివైడర్?ను ఢీ కొట్టారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.చనిపోయిన యువకులను అమెజాన్ కంపెనీలో పనిచేస్తున్న వైజాగ్?కు చెందిన దేవరకుమార్ స్వామి (25), గాజులరామారంలో నివాసం ఉంటున్న వెంకన్న స్వామిగా (30) పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా హాస్పిటల్?కు గచ్చిబౌలి పోలీసులు తరలించారు. గచ్చిబౌలి దగ్గర ఇటీవల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం.గచ్చిబౌలి ప్రాంతం ఐటీ ఉద్యోగులకు అడ్డా లాంటిది. హైదరాబాదులో నైట్ లైఫ్‌కి పేరుగాంచిన డీఎల్ఎఫ్ స్ట్రీట్ గచ్చిబౌలిలోనే ఉంది. పగలూరాత్రి అనే తేడా లేకుండా నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఫేమస్ 5స్టార్ హోటల్స్, మాల్స్ గచ్చిబౌలిలోనే ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే గచ్చిబౌలి ప్రాంతంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కోర్బా ఎక్స్ ప్రెస్ ఢీకొని రైల్వే

# కార్మికుడు మృతి




-హనుమకొండ జిల్లా ఉప్పల్ రైల్వే స్టేషన్ పరిధిలో ఘటన

కాజీపేట ,**మన వార్త** కోర్బా ఎక్స్ ప్రెస్ ఢీకొని రైల్వే కార్మికుడు మృతిచెందిన ఘటన హనుమకొండ జిల్లాలో జరిగింది.కాజీపేట రైల్వేహెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లికి చెందిన శివకుమార్ (34) ఉప్పల్ రైల్వే స్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ గేట్ వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఉదయం11 గంటలకు కోర్బా ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొని శివకుమార్ స్పాట్ లో చనిపోయాడు. మృతుడికి భార్య, కొడుకు ఉన్నారు. డెడ్ బాడీని పోస్టుమార్టం కోసం ఎంజీఎంకు తరలించారు.

## ప్రజలు నమ్మితే నట్టేట ముంచారని..



**–మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి...**

**గజ్వేల్ నవంబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి గజ్వేల్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం గడిచిన పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందని బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కి నిరసనలు చేస్తున్నారు అంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని అన్నారు.కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని వాపోయారు.నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. ప్రజలు నమ్మితే నట్టేట ముంచారని కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఆపలేదు మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిండని గుర్తు చేశారు.ఇప్పుడు కరోనా లేదు ఎందుకు రైతు బంధు పడలేదు అధికారంలోకి వస్తే ఇస్తానన్న 15వేలు పడలేదు, కనీసం కేసీఆర్ ఇచ్చే పది వేలు పడలేదని రైతులను ఘోరంగా మోసం చేశారని అన్నారు.మహిళలకు 2500 అన్నడని బతుకమ్మ చీరెలకు 500 ఇస్తానీ ఎగ్గొట్టడని వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఇవ్వలేదని అన్నారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని గుర్తు చేశారు.పింఛన్లు, రైతులకు బోనస ,రుణమాపీ ,తులం బంగారం విద్యార్థులకు జాబ్స్ ,మహిళలకు 2500 అన్నీ దగానే అని తెలిపారు. రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడ అని కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన ప్రజలలో చర్చలు నడుస్తున్నాయని రైతులు, యువత అందరికీ అర్థం అవుతుందని అన్నారు.ఏది ఏమైనా ప్రస్తుతం కేసీఆర్ లేని లోటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అర్థం అవుతుందని రానున్న రోజుల్లో ఇంకా బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించి హామీలు నేరవేరెవరకు గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పురం ఆంజనేయులు, స్వామి గౌడ్, పురం అనిల్, పాల్గొన్నారు

## ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**జహీరాబాద్, నవంబర్ 15 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం శాంతినగర్ నివాసి సయ్యద్ సలీమొద్దీన్ అనారోగ్య సమస్యతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్సకు 5 లక్షల రూపాయలు ఖర్చు వస్తుందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బాధితుడికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేశ్ షెట్కార్ ను సంప్రదించారు. స్పందించిన ఎంపి బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 5 లక్షల విలువ గల ఎల్ఓసి ని మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి ని అల్లిపూర్ మాజీ ఎంపిటిసి అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, రంజోల్ నరేష్ గౌడ్, క్రైం రిపోర్టర్ ఫయాజ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రాజన్న ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపారాధన



**వేములవాడ, నవంబర్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు భక్తి భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధన చేస్తున్నారు. వేకువ జామునే ఆలయానికి చేరుకుని శివకేశవులకు పూజలు నిర్వహించి కార్తీకదీపం వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. కార్తీక మాసంలో కార్తీక దీపాలు వెలిగిస్తే మంచి జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

## కార్తీక పౌర్ణమి వేళ పూజలతో పాటు వన భోజనం




**జగిత్యాల ,నవంబర్ 15 (మనవార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో గల శ్రీ శివ పంచయత శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము మరియు తులసి కల్యాణం లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు శ్రీ పూర్ణచంద్రచార్యులు నిర్వహించారు. భక్తులు పౌర్ణమి విశేషం కావడం వల్ల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు ఉసిరి చెట్టు కింద అన్నప్రసాదాన్ని చేసి అందించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఒక కారులో గంజాయి పట్టుకున్న అధికారులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 15 (మన వార్తా ప్రతినిధి)** పాల్వంచ జిసిసి కార్యాలయం వద్ద గంజాయి ఒక కారు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం నలుగురిని అదుపులోకి తీసుకున్న ఖమ్మం టాస్క్ ఫోర్స్ అధికారులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా సిపిఎం పార్టీ మహాసభల కరపత్రము హమాలి కార్మికుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం



**–పేదల జెండా ఎర్రజెండా మహాసభలను విజయవంతం చేయండి,మండల సిపిఎం పార్టీ శాఖ పిలుపు..**

**వేములవాడ, నవంబర్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బోయిన్పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ లో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన, జరిగే జిల్లా సిపిఎం పార్టీ మూడవ మహా సభలను విజయవంతం చేయాలని పత్రికా సమావేశం సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఈ మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున సిరిసిల్ల జిల్లా కేంద్రానికి ఉదయం 10 గంటల వరకు ఆర్డిఓ కార్యాలయం దగ్గరికి చేరుకొని ప్రదర్శన, ఊరేగింపును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు హమాలి కార్మికులు చంద్రగిరి లచ్చయ్య, ఎడపల్లి శీను, పోత్తూరి రాములు, పోత్తూరు నరసయ్య, ఎడపల్లి నాగరాజు, దాసరి ప్రభాకర్, చంద్రగిరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఎల్కతుర్తి నవంబర్ 15( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్)**

–ప్రారంభించిన ఎల్కతుర్తి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ ఆదేశానుసారం ఈరోజు భారతీయ జనతా పార్టీలో క్రియాశీల సభ్యత్వాన్ని మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీఆర్ నగర్ లో సిక్లిగర్ ఆధ్వర్యంలో గురునానక్ జయంతి వేడుకలు



**జగిత్యాల ,నవంబర్ 15 (మనవార్త ప్రతినిధి సాకేత)** ఏక్ ఓంకార్ సందేశంతో మానవాళికి సమానత్వాన్ని ప్రబోధించిన సిక్కు మత స్థాపకులు గురునానక్ గారి జయంతి సందర్భంగా టిఆర్ నగర్ లోని సిక్కులు 555 సంవత్సరాల వారి మొదటి గురువు శ్రీ గురునానక్ దేవ్ జి మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిక్ కమిటీ సభ్యులు సర్దార్ ప్రేమ్ సింగ్, సర్దార్ రాజు సింగ్, సర్దార్ రమేష్ సింగ్, సర్దార్ ఉదయ్ సింగ్, సర్దార్ జగదీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బస్ డిపో నందు నూతన బస్సును ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 15 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం బస్ డిపో నందు నూతన బస్సును ప్రారంభించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం పాత బస్సుల స్థానంలో హైదరాబాద్ మరియు సదుర ప్రాంతాల్లో ప్రయాణానికి నూతన లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, అర్ యం ఓ, మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భాస్కరరావు, సిపిఐ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, యూసఫ్, విజయ్, కంచర్ల శ్రీనివాస్, సిపిఐ నాయకులు సింగరేణి కాలర్స్ యూనియన్ నాయకులు వంగా వెంకట్ దుర్గరాసి ఎంకన్న, వాసిరెడ్డి మురళి,నాయకులు చంద్రగిరి శ్రీనివాస్,సలిగంటి శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రేగల రాంబాబు, ఫాహిమ్,ఉపేందర్, గుండు శీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన శ్రీరాములు, జంగయ్యలను సన్మానించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**నవంబర్ 17 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామానికి చెందిన సిల్వేరు శ్రీరాములు, కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గోరేటి జంగయ్యలు ఇటీవల డీఎస్సీలో టీచర్ ఉద్యోగం సంపాదించిన వారిని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాలతో సన్మానించారు. ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అంటే అంత ఈజీ కాదని దాని వెనకాల వారు పడిన శ్రమను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఫ్యామిలీలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఆ ఫ్యామిలీ మొత్తం అభివృద్ధి చెందినట్టేనని సూచించారు. కాబట్టి ఉద్యోగం సంపాదించిన వారికి మరొకసారి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లక్ష్మణాచారి వెంకటేష్ కర్ణాకర్ రాజు శ్రీనివాస్ అంజి మోతిలాల్ పాండు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..



**–ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ ప్రారంభంలో కలెక్టర్ సందీప్ కుమార్...**

**–గిరిజనులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని...**

**వేములవాడ, నవంబర్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు):** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ గిరిజన సంక్షేమం,సంకల్పం నుంచి సత్వర ఆచరణ దిశగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. దేశంలోని 63,843 గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 79,156 కోట్లతో రానున్న ఐదేళ్లలో కనీస వసతులు కల్పించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అధికారులు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల ఆర్థిక అభివృద్ధి, వసతి, విద్యా, ఉపాధి కల్పన కోసం ఈ పథకాన్ని బిర్సా ముండా జయంతి సందర్భంగా ప్రారంభించిందని వెల్లడించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన,ఖే లో ఇండియా జాతీయస్థాయి సైక్లింగ్ పోటీల్లో గిరిజన విద్యార్థిని మలావత్ సౌందర్య బంగారు పతకం సాధించడంతో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అధికారులు అభినందించి, రానున్న రోజుల్లో కూడా అన్ని పోటీల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.ఇక్కడ డీ టీ డబ్ల్యూ ఓ జనార్ధన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**శాయంపేటహౌ(మన వార్త నవంబర్ 15)**హౌమండల పరిధిలోని 24 గ్రామాలలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో,ఆలయ అర్చకులు మార్త రాజకుమార్హౌ సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేదమంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. సాయంత్రం ఆలయాన్ని దీపాలంకరణ చేశారు. ఆకాశదీపం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. పెద్దకోడెపాక గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**శాయంపేట (మన వార్త నవంబర్ 15)** భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన సందర్భంగా శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జన్మదిన కేకును దూదిపాల బుచ్చిరెడ్డి కట్ చేశారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణి చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమ లో ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్,నాయకులు అబ్బు ప్రకాశ్ రెడ్డి,చిందం, రవి,మారపల్లి కట్టయ్య,మారపల్లి రాజేందర్,ప్రపంచ రెడ్డి, చిట్టిరెడ్డి జంగారెడ్డి,గజ్జి ఐలయ్య,భాషని చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్



**చందుర్తి నవంబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
కార్తీక పౌర్ణమి సందర్భంగా చందుర్తి మండలం రామన్నపేట గ్రామ అటవీ ప్రాంతంలో గుట్ట పైన వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని చందుర్తి మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ మహోత్సవం పాటు అన్నదాన నిర్వహించినటువంటి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ ప్రాంత ఇలవేల్పు అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరికీ ఆ స్వామి కృపాకటాక్షాలు ఇవ్వాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి సహాయం చేస్తున్న ఉప్పల వెంకటేష్



**నవంబర్ 15 మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ తండ్రి పేరు బాల్ రామ్ ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమందరెడ్డి చిట్టిల యాదయ్య గ్రామ అధ్యక్షుడు యాదయ్య జంగయ్య విజయ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సెటిల్మెంట్లు చేస్తే పీడీ యాక్ట్ కేయూసి సీఐ రవికుమార్



**హసన్ పర్తి నవంబర్15(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** రౌడీ షీటర్లు ఎలాంటి సెటిల్మెంట్లు చేసినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ హెచ్చరించారు . కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు శుక్రవారం కేయూ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ. కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా డివిజన్లో ఉన్న రౌడీషీటర్లు పంచాయితీలు, సెటిల్మెంట్ లలో, తలదూర్చకూడదని, భూతగాదాలలో ఎట్టి పరిస్థితిలో కూడా పాల్గొనకూడదని, కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆనందంగా జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్ పోలీస్ సిబ్బంది, రౌడీ షీటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నియామకమైన మార్కెట్ డైరెక్టర్ ను సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు



**శంకరపట్నం,నవంబర్ 15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా నియామకమైన కేశవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తనుకు ప్రభాకర్ ను తన నివాసంలో శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ రవి, సీనియర్ నాయకులు బొజ్జ సుధాకర్, మాజీ సర్పంచ్ లు దాసారపు భద్రయ్య, కొంద్ర రాజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**–కులగణన దేశానికి రోల్ మోడల్**

**కరీంనగర్ నవంబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని 22వ డివిజన్ పరిధి వావిలాల పల్లిలో చేపట్టిన కుల గణన ఇంటింటా సమగ్ర సర్వేను వెలిచాల రాజేందర్ రావు స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి–శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత పకడ్బందీగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా సమగ్ర సర్వేను చేపట్టిందని పేర్కొన్నారు. సర్వే తో ఇంకా అనేక ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కుల గణన చేపట్టకుండా కాలయాపన చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. దేశంలోనే ఈ సర్వే ఆదర్శంగా నిలుస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వమే త్వరలో కులగణన దేశవ్యాప్తంగా చేప ట్టాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందకుండా అన్ని వివరాలను సర్వే సిబ్బందికే అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న దని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి–శ్రీనివాస్, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావుపరామర్శ



**కరీంనగర్ నవంబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఇటీవల గంగుల కమలాకర్ తల్లి నర్సమ్మ మృతి చెందింది. ఈ మేరకు కరీంనగర్ లోని గంగుల కమలాకర్ ఇంటికి రాజేందర్ రావు వెళ్లి ఆయనను పరామర్శించారు. నర్సమ్మ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బుధవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మామ మాధవరావు మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే విజయరమణారావును ఎలిగేడు మండలం శివపెల్లిలోని ఆయన నివాసంలో రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా మాధవరావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కరీంనగర్ లోని 45వ డివిజన్ కార్పొరేటర్ పిట్టల వినోద అత్తమ్మ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. తీగలగుట్టపల్లికి చెందిన దాసరి నారాయణ తండ్రి వెంకట్రాజం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. వెంకట్రాజం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇందులో కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటో డ్రైవర్ పై దాడి...




**–దాడి చేసిన వారిని శిక్షించాలని సీఐటీయూ డిమాండ్..**

**హసన్ పర్తి నవంబర్15(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** స్వచ్ఛ ఆటో డ్రైవర్ వీర మొగిలిపై దాడి చేసిన బాబాయ్ హోటల్ యజమాని శివకృష్ణ ను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, జిల్లా కార్యదర్శి టి. ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం స్వచ్ఛ ఆటో( డ్రైవర్ కం ఓనర్) డ్రైవర్ వీర మొగిలి అనే కార్మికుడు హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ భీమారం మెయిన్ రోడ్డు లో ఉన్న బాబాయ్ హోటల్ లో చెత్త సేకరిస్తుండగా, ఆటో బండి తీసుకెళ్లి హోటల్ ముందు పెట్టి చెత్త వెయ్యండి అని అడిగితే,అదే హోటల్ యజమాని బండి దిగివచ్చి చెత్త డబ్బా తీసుకెళ్లి పోసుకోమని అన్నాడు. ఆ కార్మికుడు మొగిలి బండి దిగి చెత్త డబ్బా తీసుకెళ్లడానికి పోతే,అది ఒక్కరికి తీసుకెళ్లడం సాధ్యం కాదని, మీ వర్కర్ ని పంపిస్తే ఇద్దరం తీసుకెళ్లి బండ్లో పోస్తామని అన్నారు. హోటల్ యజమానికి, ఆటో డ్రైవర్ మొగిలికి మధ్య సంభాషణ జరుగుతుండగా,అదే హోటల్లో పనిచేసే వర్కర్ వచ్చి దోశలు కాల్చే స్టీలు గంటె తో స్వచ్ఛ ఆటో డ్రైవర్ తలపై కొట్టగా తీవ్రంగా రక్తం కారింది. సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు సురేందర్ కి, టి ఉప్పలయ్యకి, బరుపట్ల మహేష్ కి సమాచారం ఇవ్వగానే అతన్ని వెంటనే యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కి రమ్మని సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, స్వచ్ఛ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకుడు మట్టెడ సురేందర్,విజయ్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి. ఉప్పలయ్య వెంటనే కేయుసి పోలీస్ స్టేషన్ కి చేరుకుని సీఐ రవికుమార్ కు చెప్పి కేసు నమోదు చేయుమని కోరారు. ఆటో కార్మికుడు వీర మొగిలి ని వెంటనే చికిత్స నిమిత్తం ఎంజిఎం కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్, టి ఉప్పలయ్య, స్వచ్ఛ ఆటో యూనియన్ నాయకులు మట్టెల సురేందర్, విజయ్ లు కేయూసీ పోలీస్ స్టేషన్ సిఐ తో మాట్లాడుతూ ఈ మధ్య మున్సిపల్ కార్మికుల మీద అకారణంగా దాడులు జరుగుతున్నాయని చట్టపరంగా, కఠినంగా శిక్షించాలని సిఐని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికులపై దాడులు చేసే ఎవరినైనా వదిలేది లేదని, చట్టపరంగా కఠినంగా శిక్షించేంతవరకు సీఐటీయూ మున్సిపల్ యూనియన్ పోరాడుతుందని, వెంటనే మొగిలిపోయి దాడి చేసిన శివకృష్ణను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.

# తెలంగాణలో వడ్లు కొనే దిక్కు లేక ఇబ్బంది పడుతున్న రైతులు



**–బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదు జైలు కొత్త కాదు**
**–ఒంటెద్దు నరసింహారెడ్డి**

నేరేడుచర్ల లో టి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాల్లో హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్తలతోఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూకాంగ్రెస్ పాలనలో రైతులు ఆరిగోశ పడుతుండ్రు. అధికార కాంగ్రెస్ పార్టీగతంలోలో ఎన్నడు లేని విధంగా, ప్రశ్నిస్తే కేసులు పెడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారు. వడ్లు కొనే దమ్ము లేని చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. పాలన చేత కాకుండా హైడ్రా పేరుతో హైదరాబాద్ లో ఆడుతున్నారు,కలెక్టరే స్వయంగా తనపై దాడి జరగలేదు అని చెప్తుంటే. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రమే దాడి జరిగిందంటూ ప్రచారాలు చేస్తూ అమాయక రైతులని అరెస్టు చేస్తున్న దారుణమైన ఘటన తెలంగాణలోనే జరుగుతున్నాయని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆరుగారింటి అమలు గాలికి వదిలేసి,ఏడుగురు కుటుంబ సభ్యులకు 7 మంత్రి పదవులు ఇచ్చినట్లుగానే ఉంది. ఎటువంటి సంబంధం లేని కేటీఆర్ పేరుని చార్జిషీట్లో చేర్చడంతోనే రేవంత్ రెడ్డికి భయం మొదలైందని అర్థం అయిపోతుంది. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి పదవులతో ఎంజాయ్ చేస్తున్నారు,వడ్లు కొనే దిక్కు లేకుండా రైతులు ఇబ్బంది పడుతుంటే కనీసం పట్టించుకోకుండా మిల్లర్లతో కుమ్మక్కయ్యారు. మిల్లర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని, అమాయక రైతులకు గిట్టుబాటు ధరలు రాకుండా మొత్తాన్ని మింగేస్తున్నారు. రైతులు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి. గతంలో బస్తాకి మూడు వేల రూపాయలు సంపాదించిన రైతు నేడు కనీసం 2000 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇల్లు కూడా అమ్ముకోవడమేనా. పాలన చేతగాని ప్రభుత్వం ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ బెదిరిస్తుంది. ఉద్యమ పార్టీకి కేసులు కొత్త కాదు జైలు కొత్త కాదు అన్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ ఉద్యోగం తాము చేస్తే మంచిదని,, అధికార పార్టీ చెప్పినట్టుగా బిఆర్ఎస్ శ్రేణులను ఇబ్బంది పెడితే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవ్వ

# గ్రామాల్లో జోరుగా బీజేపీలో సభ్యత్వ నమోదు



**ఇల్లంతకుంట నవంబర్: 15 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం పెద్ద లింగాపూర్ గ్రామాలలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించుటకు ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో యువకులు భారీగా బీజేపీలో సభ్యత్వం ఉత్సాహంగా తీసుకుంటున్నారని చెప్పారు. సభ్యత్వాలు ప్రతి బూతుకు 200 చేయాలని కోరారు మరియు దాచారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతుల బాధలు తెలుసుకొని ప్రభుత్వము వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులను ఇబ్బందులు పెట్టడం కరెక్ట్ కాదని త్వరలోనే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని రాబోవు రోజుల్లో తెలంగాణలో టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు కాబట్టి రాబోవు ప్రభుత్వము బీజేపీ ప్రభుత్వము వస్తది అని ప్రజల కష్టాలను తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పారం శ్రావణ్. మండల ఉపాధ్యక్షులు చిమ్మరగొట్టు శ్రీనివాస్. మండల బీజేవైఎం అధ్యక్షులు విజ్జెపెల్లి శ్రీకాంత్. మండల దళిత మోర్చా అధ్యక్షులు కట్కూరి తిరుపతి. బూత్ అధ్యక్షులు కుడుముల శ్రీహరి. సీనియర్ నాయకులు దుద్దెడ రాజు. తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ఎస్ఆర్ వర్సిటీ విద్యార్థులు

**హసన్ పర్తి నవంబర్15(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శివారులో హన్మకొండ- కరీంనగర్ ప్రదాన రహదారిలోని ఎస్ఆర్ యూనివర్సిటీలో గంజాయి సేవిస్తూ నలుగురు విద్యార్థులు పట్టుబడ్డారు. హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లోని ఎస్ఐ శీలం రవి సిబ్బందితో తనిఖీ నిర్వహిస్తున్న సందర్భంగా గంజాయి సేవిస్తున్న నలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారని సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తగిన సమాచారం మేరకు తనిఖీ చేపట్టామని అన్నారు. ఎస్. ఆర్ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వెనకాల నలుగురు విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారని తెలిపారు. ఆ నలుగురు విద్యార్థులను రెడ్ హండెడ్ గా పట్టుకొని, వారి వద్ద నుండి 24 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తాగడానికి ఉపయోగించిన బాటిళ్ళను సీజ్ చేశారు. శివ సాయి, సాత్విక్ రెడ్డి, దినేష్, దక్షి రెడ్డిలు ఎస్ఆర్ యూనివర్సిటీలో చదువుతున్నారని, అరెష్టు అయిన వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

# విజిలెన్స్ తనిఖీలు , పట్టుబడ్డ రైస్ మిల్ నిర్వాకాలు



**జగిత్యాల ,నవంబర్ 14 మనవార్త (ప్రతినిధి సాకేత)**

జగిత్యాల రూరల్ కల్లెడ గ్రామంలో శ్రీ ఆంజనేయ రైస్ మిల్ లో అక్రమంగా నిలువవుంచిన పీడీఎస్ రైస్ ను అధికారులు పట్టుకున్నారు. శ్రీ ఆంజనేయ రైస్ మిల్ లో అక్రమంగా నిల్వ ఉన్న పీడీఎస్ రైస్ నిలువలను స్పెషల్ బ్రాంచ్ అధికారుల సమాచారం మేరకు సివిల్ సప్లై మరియు విజిలెన్స్ అధికారుల తనిఖీలు నిర్వహించగా రైస్ మిల్లులో నిలువ ఉంచిన 10 క్వింటాళ్ల (18 బస్తాల) పిడిఎస్ బియ్యం, 320 బస్తాల నూకలు దాదాపు 160 క్వింటాళ్ల నూకలు పట్టుకున్న అధికారులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపి కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బొమ్మిడి అరుణ్ కుమార్ కారు ఢీకొని మృతి



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**

లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బొమ్మిడి అరుణ్ కుమార్ అనే 26సంవత్సరాల యువకుడు కారు ఢీకొని చనిపోయాడు. మృతుడు రోజు మాదిరిగా ఈరోజు ఉదయం 5గంటలకు వాకింగ్ కోసం తన గ్రామానికి చెందిన స్నేహితులు రేగుంట దినాకర్, బొప్పు విష్ణు, రేగుంట మహేష్ లతో కలిసి కొత్తూరు స్టేజి వైపు నడుచుకుంటూ వెళుండగా అరుణ్ ని మరియు రేగుంట మహేష్ అనే వ్యక్తిని వెనకాల నుండి జన్నారం వైపు నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా వచ్చి బలంగా ఢీకొట్టగా అరుణ్ కుమార్ తలకు గాయమై, కాలు విరిగి అక్కడికక్కడే చనిపోయాగా మహేష్ కు గాయాలయ్యాయని మృతిని తల్లి బొమ్మిడి మంజులత పిర్యాదు చేయగా డ్రైవర్ మహ్మద్ సలమోద్దీన్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది. అని లక్షెట్టిపేట ఎస్ఐ. పి. సతీష్ తెలిపారు మృతుడు అరుణ్ కుమార్ నేత్రాలను కుటుంబ సభ్యులు (ఐ బ్యాంకు) కు డొనేట్ చేయడం జరిగింది

# పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**శాయంపేట (మన వార్త నవంబర్ 15)** శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(డిఎంఎచ్ఓ) అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మాతశిశు కార్యక్రమాన్ని,మందుల నిల్వ, ల్యాబ్ టెస్టింగ్ పలు రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. డిసెంబర్ నెలలో అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తాం అని చెప్పారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో శుభ్రంగా వు%శీ%చాలని పిచ్చిమొక్కలు తొలగించే విధంగా చూడాలని సూచించారు. వారి వెంట వైద్యాధికారి సాయికృష్ణ, సూపర్వైజర్,స్టాఫ్ నర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యనారాయణ రావుకు శుభాకాంక్షల వెల్లువ..



**ఇల్లదకుంట,నవంబర్15( మన వార్త):**

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు టేకుమట్ల మండలంలో ఎమ్మెల్యే ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసీ శాలువాతో సత్కరించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటో ను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గొడిశాల పరమేష్ , మూడేత్తుల మల్లేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల కిషన్ రెడ్డి, ఎండి లాల్ , రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ లో బీ జె పి సభ్యత్వ నమోదు..



**జమ్మికుంట, నవంబర్ 15( మన వార్త):**

బీ జె పి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్ముకుటం మండలంలోని విలాసాగర్ గ్రామంలో బిజెపి ఆన్లైన్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ చేన్నమాధవని నరసింహ రాజు,జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ హాజరై గ్రామంలో సభ్యత్వలు చెపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు సభ్యత్వం కోసం ప్రజల వద్దకు వెళ్తుంటే మాకు నరేంద్ర మోడీ కావాలని, బిజెపి వల్ల అభివృద్ధి జరుగుతుందని,నరేంద్ర మోడీ తోనే దేశం ముందుకు వెళుతుందని, ప్రపంచ దేశాలు భారతదేశ చూస్తున్నాయని అంటున్నారని తెలిపారు. బీ జె పి పార్టి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షుడు రాచపల్లి కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గిరవీణ ఐలయ్య యాదవ్, నాయకులు పోట్టాల మల్లేష్ , కొల్లూరి రాకేష్ ,ముంజల భద్రయ్య, శ్రీనివాస్, చిన్నయ్య, గౌడ్ ఓదెలు,రామస్వామి, వేల్పుల ఐలయ్య ,సమ్మయ్య, శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగను అరెస్టు..

**జమ్మికుంట, నవంబర్ 15( మన వార్త):**

మాయమాటలు చెప్పి బంగారు గొలుసు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం అక్టోబర్ 28న జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తి పట్టణానికి చెందిన సూధం చంద్రకళ కు మాయమాటలు చెప్పి మెడలో ఉన్న గొలుసును పెన్షన్ ప్రతీ నెల రావాలంటే పాస్ ఫోటో తీయాలని, మెడల ఉన్న బంగారు గొలుసు ఫోటోలు ఉంటే పెన్షన్ రాదని చెప్పి గొలుసును తీసుకొని పరారైయ్యారు అని బాధితురాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, నవంబర్ 15 సిద్దిపేట కు చెందిన అల్లెపు కృష్ణ ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)**

లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు జరిగినటువంటి సేవా కార్యక్రమంలో భాగంగా ఈరు ఎల్లక్క అనే వృద్ధురాలికి ఈరోజు మెరుగు సతీష్ యాదవ్ సునీత కార్ల ప్రథమ పుత్రుడు భువన్ సాయి యాదవ్ హిమబిందు గార్ల కుమారుడి శ్రీ మహాన్ యాదవ్ రెండవ పుట్టినరోజు సందర్భంగా 25 కిలోల బియ్యం మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన సేవా సమితి సభ్యులందరికీ ధన్యవాదాలు

# హుజూర్ నగర్ లో ఫెడరేషన్ ఆధ్వర్యంలో బేస్ బాల్ సెలక్షన్




**నవంబర్ 15 (మన వార్త)**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని క్యాంప్ హై స్కూల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని బేస్ బాల్ సెలక్షన్ స్కూల్ ఫెర్డేషన్ ఆధ్వర్యంలో అండర్ 14,17 బాలబాలికలను సెలెక్షన్ నిర్వహించడం జరిగింది ఈ సెలక్షన్ లో ఎంపికైన క్రీడాకారులను ఇయాల 17 18 తేదీలో నిర్మల్ జిల్లాలను మినీ స్టేడియంలో రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని సెలక్షన్ కమిటీ తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో పీడీలు పీడీలు సెలక్షన్ కమిటీ సభ్యులు క్రీడాకారులు క్రీడాలు అభిమానులు పాల్గొన్నారు.

# శాంసన్ సిక్సర్ పవర్..

## బాల్ దవడకు తగిలి ఏడ్చేసిన అమ్మాయి




ఈ సిరీస్ లో అతనికి ఇది రెండో సెంచరీ కాగా.. ఓవరాల్ గా టీ20 కెరీర్ లో మూడోది. ఈ ఇన్నింగ్స్ పక్కన పెడితే.. శాంసన్ కొట్టిన ఒక సిక్సర్ విచారానికి గురి చేసింది. ఇన్నింగ్స్ 10 ఓవర్లో శాంసన్ తొలి బంతికి సిక్సర్ కొట్టి తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మార్కరం వేసిన ఈ ఓవర్ రెండో బంతికి లాంగాన్ దిశగా మరో సిక్సర్ బాదాడు. అది కాస్త ప్రేక్షకుల్లోని ఒక అమ్మాయి దవడకు తగిలింది. బంతిని బలంగా బాదడంతో నొప్పి తట్టుకోలేక ఆమె ఏడ్చింది. ఆమె కన్నీళ్లు పెట్టుకోవడంతో ఆమెకు వెంటనే ఐస్ ట్రీట్మెంట్ ఇవ్వవలసి వచ్చింది. ఇది గమనించిన శాంసన్ ఆ అమ్మాయిని గుర్తించి క్షమాపణలు చెప్పాడు. ప్రస్తుతం శాంసన్ కొట్టిన ఈ సిక్సర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే సంజు శాంసన్, తిలక్ వర్మ పోటీ పడి మరీ పూనకం వచ్చినట్టు ఆడారు. ఇద్దరు మెరుపు సెంచరీలు చేయడంతో భారత్ తొలి ఇన్నింగ్స్ లో వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. సంజు శాంసన్ 56 బంతుల్లో 9 సిక్సర్లు, 6 ఫోర్లతో 111 పరుగులు చేయగా.. తిలక్ వర్మ 47 బంతుల్లో 10 సిక్సర్లు, 9 ఫోర్లతో 120 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. వీరిద్దరూ రెండో వికెట్ కు ఏకంగా 86 బంతుల్లోనే 210 పరుగులు జోడించడం విశేషం. ఈ మ్యాచ్ లో భారత్ మొత్తం 23 సిక్సర్లు కొట్టింది. సఫారీ బౌలర్లలో మార్కో జాన్సెన్ కు ఏకైక వికెట్ దక్కింది.